విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 12, ఆగష్టు 2024

విద్యార్థినిలకు చట్టాలపై అవగాహన అవసరం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : విద్యార్థినిలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి అన్నారు. పట్టణంలోని పడకండ్లకు సమీపంలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులంలో సోమవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జి విద్యార్థినిలకు చట్టాలపై అవగాహన కల్పించారు.. అనంతరం విద్యార్థినిలకు మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో సీనియర్ న్యాయవాది శివరామిరెడ్డి పాఠశాల ప్రిన్సిపాల్ ఫైరోజ్ జహ, ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ సుజాత, పట్టణ ఎస్ఐ నగీన, ప్యానల్ న్యాయవాది షాహినా బేగం, సుదర్శన్, ఎంపీహెచ్వోలు దస్తగిరి రెడ్డి, శివ చంద్రారెడ్డి, స్టాఫ్ నర్స్ శ్రావణి పాల్గొన్నారు.

వినాయక ఉత్సవ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

విశాలాంధ్ర - బనగానపల్లె: గణేష్ ఉత్సవ నూతన కమిటీ బనగానపల్లె పట్టణ అధ్యక్షుగా వైవీ మల్లారెడ్డిని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు వైవీ మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి, ఉమ్మడి జిల్లాల టెలికం మాజీ అడ్వైజర్ మెంబర్ పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డికి టీడీపీ వాణిజ్యవిభాగాల నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్యకి, గణేష్ ఉత్సవ కమిటీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గణేష్ ఉత్సవాలను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సహకారంతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఇందుకు ప్రజలు అధికారులు మరియు ఉత్సవ కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు వంగల పరమేశ్వర్ రెడ్డి, లాయర్ నాగేశ్వర్ రెడ్డి, టీచర్ నాగరాజు, న్యాయవాది మాధవరెడ్డి, జగన్నాథం రెడ్డి, కోడి నాగేష్ బాబు, బత్తుల భాస్కర్ రెడ్డి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

రైతులు పండ్ల తోటల పెంపకంపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రైతులు విస్తృతంగా పండ్లతోటల పెంపకంపై దృష్టి సారించాలని నంద్యాల జిల్లా డ్వామా అంబుడ్స్ పర్సన్ సురేంద్ర అన్నారు. మండలంలోని అహోబిలం గ్రామపంచాయతీని తనిఖీ చేశారు. ఇందులో భాగంగా హార్టికల్చర్ ఉన్న రైతుల పొలాలను సందర్శించడంతోపాటు గ్రామంలోని రైతులతో చర్చించారు. ఉపాధి హామీ పథకంలో 20 రకాలు పంటల గురించి, వేసు కున్న పండ్ల తోటల సంరక్షణ వాటికి తీసుకోవలసినే చర్యల గురించి రైతులకు తెలిపారు. ఏపిఓ గణేష్, టెక్నికల్ అసిస్టెంట్ ఆర్. పుల్లయ్య, క్షేత్ర పాల్గొన్నారు.

రైల్వే ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలి

విశాలాంధ్ర - డోన్ రూరల్: రైల్వే ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఆలిండియా రైల్వే మెన్ ఫెడరేషన్ డోన్ బ్రాంచ్ సెక్రెటరీ అహ్మద్ భాష, చైర్మన్ సుధాకర్, ట్రెజరర్ నాగరాజు అన్నారు. డివిజినల్ సెక్రటరీ విజయ్ కుమార్ పిలుపు మేరకు సోమవారం రైల్వే స్టేషను వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఉద్యోగులకు పనిదినాలు పెంచడం, జీతాలు పెంచక వెట్టి చాకిరి చేయించడం, పనిలో తప్పులను ఎత్తి చూపి కఠిన చర్యలు అమలు చేయడం వంటి అంశాలు ఉద్యోగుల ఆరోగ్య, ఆర్థిక సంరక్షణ హరించే విధంగా ఉన్నాయని తెలిపారు. దామోదర్ రెడ్డి,శేఖర్, కృష్ణ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

చెస్ కాంపిటీషన్లో ఎల్ఆర్కే విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణంలో ఈ నెల 10న నంద్యాల జిల్లా చెస్ అసోశియేషన్ వారిచే శ్రీ సంకల్ప ఒలంపియాడ్ పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి అండర్-13 ఓపెన్ చెస్ కాంపిటీషన్లో ఎల్కేఆర్ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్స్ సాధించారు. నిఖిల్ 9వ తరగతి విద్యార్థి స్టేట్ లెవల్ పోటీలకు ఎంపిక అయిన సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ బి.కోటినాగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ నిర్మలాదేవి, ఎఒ రమణ, క్రీడా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

మండల తహసీల్దార్‌గా బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : కొలిమిగుండ్ల తహసిల్దార్ గా బాలి ఈశ్వర్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. తాసిల్దార్ కార్యాలయం కి చేరుకున్న ఆయనకు డిటి నాగేశ్వర్ రెడ్డి, అధికారులు, సిబ్బంది స్వాగతం పలికారు. ఇక్కడ తాసిల్దార్ గా ఉన్న సునీతా బాయి ని ప్రభుత్వం ఇటీవల బదిలీ చేసి, అమరావతి సిసిఎల్ఏ లో ఉన్న బాలి ఈశ్వర్ రెడ్డిని నంద్యాల జిల్లాకు బదిలీ చేసి అనంతరం కొలిమిగుండ్ల తహసిల్దార్ గా నియమించింది. డిప్యూటీ తాసిల్దార్ తో పాటు మండల్ సర్వేయర్ సరిత, సీనియర్ అసిస్టెంట్ నాగరాజు, వీఆర్వోలు ప్రసాద్ రెడ్డి, గుడుబాయ్, రామసుబ్బయ్య, భార్గవి, రామ్మోహన్, సిబ్బంది తదితరులు కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

వ్యక్తి అరెస్ట్.. ఐదు లీటర్ల నాటు సారా స్వాధీనం

విశాలాంధ్ర - రుద్రవరం : మండలంలోని హరినగరం గ్రామంలో నాటుసార అమ్ముతున్న వ్యక్తిని అరెస్టు చేసి అతని దగ్గర 5 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్ఐ శోభన్ బాబు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సిరివెళ్ల సీఐ చంద్రబాబు ఆదేశాల మేరకు హరినగరం గ్రామంలో శ్రీనివాసులు అనే వ్యక్తి అహోబిలంలో తక్కువ ధరకు నాటుసార కొనుగోలు చేసి గ్రామంలో ఎక్కువ రేటుకు అమ్ముతున్నారని సమాచారం అందడంతో సిబ్బంది దాడి చేసి అతన్ని అరెస్ట్ చేశారు అన్నారు. అతనిపై కేసు నమోదు చేసి కోర్టు లో హాజరు పరిచినట్లు ఆయన తెలిపారు.

మండల ఎంపీడీఓగా కె.సావిత్రి

విశాలాంధ్ర-తుగ్గలి: ఎన్నికల అనంతరం మండల అధి కారుల బదిలీలు సర్వసాధారణం అందులో భాగంగానే ఎన్నికల ముందు ఎంపిడీఓగా విధులు నిర్వహిస్తూ ఎన్నికల సమయంలో తుగ్గలి ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న కె.సావిత్రిని బదిలీ చేసి అదే స్థానం లో తుగ్గలి ఎంపీడీఓగా విజయలక్ష్మిని నియమించడం జరిగింది. తిరిగి ఎన్నికల అనంతరం తుగ్గలిలో ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న విజయలక్ష్మిని బదిలీ చేసి కె.సావిత్రిని తుగ్గలి ఎంపీడీఓగా జిల్లా అధికా రులు నియమించారు. సోమవారం కె.సావిత్రి ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టారు.

కంటతడి పెట్టుకున్న సర్పంచ్

విశాలాంధ్ర - మిడుతూరు: మండల కేంద్రమైన మిడుతూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా జి.నాగశేషాచల రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీవోగా పనిచేస్తున్న జిగంగావతి బదిలీలో భాగంగా అనంతపురం జిల్లాకు వెళ్లారు. ఎన్నికల విధుల నిర్వహణలో భాగంగా మిడ్తూరు నుండి శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలమునకు బదిలీపై వెళ్లడం జరిగింది. అయితే ప్రభుత్వ ఆదేశాల మేరకు మిడుతూరు ఎంపీడీవోగా విధులకు హాజరయ్యారు.

అంగన్వాడీ కార్మికుల వేతనాలు పెంచాలి

విశాలాంధ్ర - ప్యాపిలి: టిడిపి అధికారంలోకి వచ్చి రెండు నెలలు కావస్తుందని, అయితే అధికారంలో రాక ముందు అంగన్వాడీ కార్యకర్తలకు వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారని, తక్షణమే టిడిపి ప్రభుత్వం వేతనాలు పెంచి వారిని ఆదు కోవాలని ఏఐటీ యూసీ ఆధ్వర్యంలో అంగనవాడి అసోసియేషన్ అధ్యక్షురాలు ఓబు లమ్మ, నాగరత్నమ్మ, విజయలక్ష్మి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ భారతికి అంగన్వాడి కార్మికులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని వారు అన్నారు.

స్కీం కార్మికులను అర్ధాంతరంగా తొలగించడాన్ని ఆపాలి

విశాలాంధ్ర - నంద్యాల : స్కీం కార్మికులను అర్ధాంతరంగా తొలగించడం ఆపాలని ఏఐటీయుసి రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ బాబు డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలలో పని చేస్తున్న చిరుద్యోగులైన ఆశ, అంగన్ వాడి, మధ్యాహ్న భోజన పథకం, స్కూల్ స్కావేంజర్స్ తదితర మహిళ స్కీమ్ వర్కర్లపై అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రాజకీయ వేధింపులు చేస్తూ కార్మికులను అర్ధాంతరంగా తొలగించే విధానాన్ని ఆపాలని, స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్ జీతాలు చెల్లించాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు పిలుపునిస్తామని ఏఐటీయుసి రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ బాబు హెచ్చరించారు. సోమవారం ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు శ్రీశైలం మండల తహసిల్దార్‌కు ఏఐటీయూసీ జిల్లా నాయకులు నాగిరెడ్డి, ఓబులయ్య, పులి రాజులతో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆశ, అంగన్వాడీ, మిడ్ డే మిల్ కార్మికులను అధికారంలోకి వచ్చిన నాయకులు ఎలాంటి తప్పులు చేయకున్నా బలవంతంగా పనిలో నుంచి దిగిపోమని దౌర్జనం చేస్తున్నారని, సంబంధిత అధికారులు నిబంధనలు ప్రకారం తొలగించరాదని డిమాండ్ చేశారు. గత 20 ఏళ్ల నుండి చాలీచాలని వేతనాలతో పని చేస్తున్న మహిళా కార్మికులపై రాజకీయ నాయకుల ప్రతాపం చూపడం తగదన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది కార్మికులను వేధింపులతో తొలగించారని వెంటనే కార్మికులను విధుల్లో కొనసాగించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర విద్యా శాఖ మంత్రులను ఏఐటీయూసీ రాష్ట్ర నాయకత్వం కలిసి కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కుమారి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: జిల్లా కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు స్థానిక సిపిఐ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రంగనాయుడు ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి ధనుంజయ్ అధ్యక్షత వహించారు. సిపిఐ కార్యాలయం నందు జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షులు మురళీధర్ జండా ఆవిష్కరణ చేసి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం ప్రస్తుత విద్యా రంగానికి ప్రమాదకరంగా మారిందన్నారు. విద్యారంగాన్ని నాశనం చేస్తున్న ప్రభుత్వాలపై విద్యార్థులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నంద్యాల జిల్లాలో ప్రభుత్వ విద్యాసంస్థల ఏర్పాటుకు ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఐవైఎఫ్ నాయకులు బాబా ఫక్రుద్దీన్, నరసింహులు, ప్రసాద్, సోమన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాదికారి సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

దేశ స్వాతంత్ర్యం కోసం ఉద్యమం నడిపిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-డోన్ : దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు త్యాగం చేసి ఉద్యమం నడిపిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని నాయకులు అభిప్రాయపడ్డారు. సోమవారం పట్టణంలో ఘనంగా 89 వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 89వ వార్షికోత్సవం సందర్భంగా డోన్ పట్టణం లోని ప్రభుత్వ హాస్టల్స్, స్కూల్స్, జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ జెండాను మాజీ నాయకులు సుంకయ్య ఆవిష్కరించారు. అతిథులుగా రాగుల రాముడు, మోట రాముడు, బిద్దల్ వెంకటేష్, ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షులు సూర్య ప్రతాప్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రణత్ యాదవ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం మా జన్మహక్కు అని భారతజాతి ఎలుగెత్తి నినాదిస్తున్న తరుణంలో పొత్తిళ్లలోనే పిడికిలి బిగించి, 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఉరికొయ్యలను ముద్దాడి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ స్ఫూర్తిగా ఆవిర్భవించిందన్నారు. నాటినుండి నేటి వరకు దేశాన్ని ప్రగతి పథం వైపు నడిపించడానికి, హాస్టల్స్, స్కూల్స్, కళాశాలల్లో విద్యార్థులు పడుతున్న సమస్యల పరిష్కారం కోసం, అమ్మాయిలపై జరుగుతున్న ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, అఘాయిత్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్య వ్యతిరేక విధానాల వల్ల ప్రభుత్వ విద్య పూర్తిగా నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందని, ఈ విద్య వ్యతిరేక విధానాలకు తిప్పి కొట్టే విధంగా పోరాటాలకు విద్యార్థులు సిద్ధం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రంగస్వామి, పట్టణ కార్యదర్శి దివాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు మనోజ్, శశిధర్ రెడ్డి, ముఖ్య నాయకులు సురేంద్ర, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

గడ్డి మందుతో పంట నాశనం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - నంద్యాల : డోన్ మండలం ఇందిరాంపల్లి గ్రామంలో కిల్లే సుంకన్న, కిల్లే రామేశ్వర్ సర్వే నెంబర్ 388/1 389లో నాలుగు ఎకరాల్లో సద్ద, కంది పంటను గడ్డి మందు జల్లి నాశనం చేసిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.రంగనాయుడు కోరారు. చేతికొచ్చిన పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు లక్ష రూపాయలు నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాకు సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగ నాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.సోమన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయుడు, సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు, డోన్ మండల సిపిఐ సహాయ కార్యదర్శి మహబూబ్ పీరా, పంట నష్టపోయిన రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ డోన్ మండలం ఇంద్రాం పల్లె గ్రామ రైతులు గత మూడు సంవత్సరాల నుండి ఈ గ్రామంలో భూమి వివాదంలో కొనసాగుతోందన్నారు. ఈ సమస్యపై డోన్ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేసుకున్నారని, సుంకన్న, రామేశ్వరావు పొలం రిజిస్ట్రేషన్ పత్రాలు ఉన్నప్పటికీ న్యాయం ఉంది కాబట్టి ప్రతి సంవత్సరం పంట పొలాన్ని వేసుకుంటున్నారని, ఈ సంవత్సరం కూడా అలాగే పంట పొలాన్ని సాగు చేసుకోవడం జరిగిందన్నారు. దీన్ని ఓర్వలేని ఆ గ్రామానికి చెందిన కొంతమంది నాయకులు రైతులను నష్టం చేయాలనే ఉద్దేశంతో ఇలా గడ్డి మందు చల్లి పంట నష్టం చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. పంట నష్టం చేయడంలో పాల్గొన్న వారిని, ప్రోత్సహించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడంలో పోలీసు అధికారులు వైఫల్యం చెందడం విచారకరమన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు లక్ష రూపాయల నష్టపరిహారం అందించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - చాగలమర్రి : అంగన్వాడి కార్యకర్తలు, సహాయ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమ వారం ఏఐటియుసి అను బంధ సంస్థ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, నంద్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రకళ ఆధ్వర్యంలో అంగన్వాడి నాయకు రాలు, సభ్యులు తహసిల్దార్ వినతి పత్రం సమర్పించారు. వేతనాలు పెంచి, ఈఎస్ఐ, పిఎఫ్, గ్రాడ్యుటీ, ఇన్సూరెన్స్ సౌకర్యంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వినతి పత్రంలో నివేదించారు. కార్యక్రమంలో అంగన్వాడి నాయకురాలు వహీదా, హసీనా, మాబుచాన్, మై మూన్, ఇందుమతి, రహమత్, హుస్సేన్ బేగం, మహబూబ్బీ సుజాత, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి రాంకో తోడ్పాటు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : రాంకో చుట్టుపక్కల గ్రామాలలో మౌలిక వసతులు, అభివృద్ధికి సహకారం అందిస్తామని రాంకో సిమెంట్ కల్వటాల ప్లాంట్ హెడ్ రెడ్డి నాగరాజు అన్నారు. సోమవారం మండలం లోని ఇటిక్యాల గ్రామంలో రాంకో సహకారంతో నిర్మించిన రు 10లక్షలతో బస్ షెల్టర్, రూ.8లక్షలతో ప్రాథమిక పాఠశాలలో మల్టీపర్పస్ షెడ్ ను టిడిపి నాయకులు ఓ బాలిరెడ్డి, శేఖర్ రెడ్డి, రాంకో అడ్మిన్ ఇంచార్జి రామరాజు తో కలిసి అయన ప్రారంభించారు. అభివృద్ధి పనులను ప్రారంభించడానికి వచ్చిన రాంకో అధికారులకు, నాయకులు, ప్రజలు స్వాగతం పలికారు. బస్ షెల్టర్ ప్రారంభించిన అనంతరం అక్కడ మొక్కలను నాటారు. అనంతరం పాఠశాలలో మల్టీపర్పస్ షెడ్ ప్రారంభించి ఆయన విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా రెడ్డి నాగరాజు మాట్లాడుతూ రాంకో ఆధ్వర్యంలో ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి పనులు పూర్తి చేయడంతో పాటు మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. ఇటిక్యాల గ్రామ ప్రజలు బస్ షెల్టర్ ను సద్వినియోగం చేసుకోవలని,మల్టీ పర్పస్ షెడ్డు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ అబ్దుల్ కలాం, రాంకో హెచ్ఆర్ జీఎం రవికుమార్, ఏజీఎం శోభన్ బాబు, సిఎస్ఆర్ మేనేజర్ అఖిల్, నాయకులు నారాయణరెడ్డి పాల్గొన్నారు.

మండల తహసీల్దార్‌గా నాగమణి

విశాలాంధ్ర - డోన్ రూరల్: ఎన్నికల అనంతరం బదిలీల్లో భాగంగా డోన్‌లో తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న మాధవకృష్ణ రెడ్డిని డోను నుండి వైఎస్ఆర్ కడప జిల్లాకు బదిలి చేశారు. డోన్ మండల తహ శీల్దార్‌గా నాగమణిని నియ మిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం నాగమణి తహశీల్దార్ గా భాద్యతలు చేపట్టారు.

సమరశీల ఉద్యమాల రథసారథి ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - నందికొట్కూరు: ఉద్యమాలలో ఉద్భవించి పోరాటాలలో రాటు దేలి సామ్యవాద సమాజ స్థాపన కోసం అవిరళ త్యాగాలతో ఉద్యమాన్ని నిర్మి స్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు వి.రఘురామ్మూర్తి, ఎం.శ్రీనివాసులు అన్నారు. సోమవారం నందికొట్కూరు పట్టణంలో ఏఐఎస్ఎఫ్ 89వ వార్షికోత్సవం సందర్భంగా తాలూకా సమితి ఆధ్వర్యంలో ఘనంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి పటేల్ సెంటర్ నందు ఏఐఎస్ఎఫ్ పతాకావిష్కరణ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పాలనకు సమాధి కట్టడంలో అగ్రభాగాన నిలిచిందని, నాటినుండి నేటి వరకు దేశాన్ని ప్రగతి పథం వైపు నడిపించడానికి పోరాటాల మార్గాన్ని ఎంచుకుందన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలలో ప్రతి సంవత్సరం క్రమంగా బడ్జెట్ తగ్గిస్తున్నదని ఎన్ఈపి-2020 అమలుతో రాష్ట్రంలో శాస్త్రీయ విద్య , నాన్ ఏడ్యుకేషన్ పాలసీ తయారు చేస్తున్నదని, స్వేచ్ఛ, సమానత్వం, శాస్త్రీయత లాంటి అంశాలకు తావులేకుండా కాషాయీకరణకు బరితెగిస్తు నరేంద్ర మోడీ ఫాసిస్టు ప్రభుత్వం యుజిసి, ఎంఎల్‌సి లాంటి స్వతంత్ర సంస్థలన్నింటిలో మత రాజకీయాలు చొప్పించి విధ్వంసం చేస్తున్నదన్నారు. దేశ జిడిపిలో విద్యారంగానికి ఆరు శాతం ఖర్చు చేయవలసివున్నా నిధులు ఇవ్వకుండా విభజన హామీలను అమలు చేయకుండా ఒక్కశాతం వున్న కార్పోరేట్ల బడ్జెట్ మాత్రమే అమలుపరుస్తున్నదన్నారు. ఏఐఎస్ఎఫ్ బిజెపి మతోన్మాద కాషాయకరణ కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పోరాటం చేస్తుందన్నారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మహానంది న్యాయసభ తాలూకా నాయకులు దినేష్ ,కిరణ్, వినోద్,చందు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - ఆత్మకూర్ రూరల్ : ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినొస్తావం విజయంతంగా జరిగింది ఆత్మకూరు భారత కమ్యూనిస్ట్ సిపిఐ ఆఫీస్ నందు ఏఐఎస్ఎఫ్ జండాను మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు బండారి రాజశేఖర్ ఎగరవేసారు ఆయన మాట్లాడుతూ ఉద్యమాలలో ఉద్భవించి పోరాటాలలో రాటు తేలి సామ్యవాద సామాజిక స్థాపన కోసం అబిరాల త్యాగాలతో ఉద్యమాన్ని నిర్వహించిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. స్వాతంత్రం మా జన్మా హక్కు అని, భరతజాతి వెలిగెత్తి నినదిస్తున్న తరుణంలో పొత్తిళ్ళలోనీ పిడికిలి బిగించి 1936 అగస్టు 12 నా ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఆవిర్భవించిదని ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆత్మకూరు సిపిఐ తాలుక కార్యదర్శి ప్రతాప్ మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యమాలలో చురుకుగా పాలుగొని ఏఐఎస్ఎఫ్ ను బలోపేతం చేయాలని ఆయన మాట్లాడారు. ఈ కార్యిక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఆత్మకూరు తాలుక కార్యదర్శి కలబండి స్వర్ణరాజు, నాయకులు రాజశేఖర్, ప్రవీణ్, సతీష్, ప్రకేష్ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: మండలంలోని కోటపాడు గ్రామం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు (48) గుండె పోటుతో సోమవారం తెల్లవారు జామున మృతి చెందారు. వివరాల మేరకు కడప జిల్లా జమ్మలమడుగు పట్టణానికి చెందిన శ్రీనివాసరావు కోటపాడు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. ఈ నెల నాలుగో తేదీన ఆయన తన స్వగృహంలో గుండెపోటుకు గురికాడంతో పొద్దుటూరు ఆస్పత్రిలో చికిత్స తీసుకుని కోలుకున్నారు. ఈ నెల 11న మళ్లీఅతను అనారోగ్యానికి గురి కావడంతో కుటుంబ సభ్యులు నంద్యాల శాంతిరాం హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతున్న సమయంలోనే మళ్లీ గుండెపోటు రావడంతో సోమవారం తెల్లవారు జామున ఆయన మృతి చెందారు. ఉపాధ్యాయుని మృతికి సంతాపంగా పాఠశాలకు సెలవు ప్రకటించారు. అంత్యక్రియల నిమిత్తం జమ్మలమడుగు తరలించిన శ్రీనివాసులు మృతదేహానికి ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్, ఎంఆర్‌సి అకౌంటెంట్ కాంతారావు తదితరులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

సమస్యలు పరిష్కరిస్తా : మంత్రి బీసీ

విశాలాంధ్ర - బనగానపల్లె: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి వినతులు వెల్లువెత్తాయి. మంత్రి జనార్దన్ రెడ్డి తన నివాసం వద్దనున్న కార్యాలయంలో నియోజకవర్గ ప్రజలు, జిల్లాల ప్రజలకు సోమవారం అందుబాటులో ఉన్నారు. జిల్లా నలుమూలల నుండి ప్రజలు తమ తమ సమస్యలు చెప్పుకునేందుకు మంత్రి వద్దకు వచ్చారు. తమకున్న సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను మంత్రికి అందించారు. మంత్రి వాటిని పరిశీలించి ఆ సమస్యను సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు ఫార్వార్డ్ చేశారు. సమస్యను పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహి ళలు, వివిధ వర్గాలకు చెందిన వారు మంత్రికి తమ వినతులు సమర్పించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మంత్రి ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. ఈ కార్యక్రమంలో పీఏ మురళి మోహన్ రెడ్డి టీడిపి కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

కార్మికులను తొలగించొద్దు : సీపీఐ

విశాలాంధ్ర- మహానంది : ఏపీ మధ్యాహ్న భోజన పథకం వర్కర్ ఏఐటీయూసీ రాష్ట్రవ్యాప్తంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కార్మికులను అర్ధాంతరంగా తొలగించే విధానాన్ని అరికట్టాలని కోరుతూ మహానంది తహశీల్దార్ పి.రమాదేవికి సోమవారం సీపీఐ నాయకులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గత 20 ఏళ్ల నుండి మధ్యాహ్న భోజన పథకంలో దాదాపు 86 వేల మంది కార్మికులు పని చేస్తున్నారని తెలిపారు. వీరికి వేతనం 3 వేల ఇస్తున్నారు. అలాంటి కార్మికులపై గ్రామాల్లో ఉన్న విద్యా కమిటీ చైర్మన్లు గ్రామ నాయకులు, ఒత్తిడి చేస్తూ తొలగిస్తున్నారని ఆరోపించారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా బలవంతంగా తొలగించే విధానాన్ని అరికట్టి ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. సీపీఐ మహానంది మండల కార్యదర్శి ఆర్ సామేలు. రైతు సంఘం నాయకుడు గురుమూర్తి, ఏఐటీయూసీ మండల నాయకుడు టి.విష్ణు ఓబులేసు, వి.నరసింహ పాల్గొన్నారు.

ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర - బనగానపల్లె: ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని మోడల్ స్కూల్ నందు ఏఐఎస్ ఎఫ్ జండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు కామ్రేడ్ బాలకృష్ణ హాజరై జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ విద్యారంగాన్ని నాశనం చేస్తున్న ప్రభుత్వాలపై విద్యార్థులు ఉద్య మించాలన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రి స్వామి మాట్లాడుతూ విద్యారంగానికి ప్రమాదకరంగా నూతన జాతీయ విధానం ఉందన్నారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు శిల్లన్న పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

విశాలాంధ్ర - పాణ్యం : పాణ్యం మండల పరిధి లోని ఎస్ఆర్‌బిసి కాలువ, రైల్వే ట్రాక్ సమీపంలో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు సిఐ వంశీధర్, ఎస్సై అశోక్ తెలిపారు. పోలీసు వారు హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించడం జరిగింది. హత్యకు గురైన వ్యక్తి గొంతుపై తీవ్ర గాయాలు అయినాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హత్యకు గురైన వ్యక్తి వయస్సు దాదాపు 35 ఏళ్ల ఉంటుందని అన్నారు. హతుడి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని అన్నారు. ఈ మేరకు వీఆర్వో విజయ్ శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

పేదలు వేసుకున్న కొట్టాలకు పట్టాలు ఇవ్వాలి : సీపీఐ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : నగరంలోని కాదాంబరి టౌన్ షిప్ దగ్గర పేదలు వేసుకున్న కొట్టాలకు పట్టాలివ్వాలని సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు కామ్రేడ్ కె.జగన్నాథం, పార్టీ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డిలు కోరారు. సోమవారం కర్నూలు రూరల్ తహశీల్దార్ రమేష్ బాబు సీపీఐ నాయకులు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు కామ్రేడ్ కె.జగన్నాథం, పార్టీ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి, నగర సహాయ కార్యదర్శులు డి.శ్రీనివాసరావు, సీ మహేష్ నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు, కుమార్ ఎమ్మార్వో ని కలిసిన వారిలో ఉన్నారు. ఈసందర్భంగా ఎమ్మార్వోతో మాట్లాడుతూ గత పది నెలలుగా ప్రభుత్వ స్థలంలో కొట్టాలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్న పేదలకు ఎన్ఓసీ లేదా ఇంటి పట్టాలు ఇవ్వాలని వారి తహశీల్దార్‌ను కోరారు. కర్నూలు నగరంలో వేల మంది ఇంటి పేదలు అద్దెలు కట్టలేక ,నిత్యవసర వస్తువుల కొనలేక చాలా దుర్భర జీవనాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వాలు ఇందిరమ్మ గృహాల పేరుతో 8400 ఇండ్లు కట్టారు గాని ఒక్క లబ్ధిదారునికి కూడా ఇల్లు అందివ్వలేదన్నారు. 2014 లో చంద్రబాబు సీఎం అయిన తర్వాత టిడ్కో గృహాల

పేరుతో దాదాపు 10,500 వందలు ఇండ్లు కట్టించి నా నిరుపయోగంగా ఉన్నాయని కనుక నగరంలో ఇంటి అద్దెలు కట్టలేక ఏదో మూరెడు స్థలం ఉంటే కొట్టం వేసుకుందామని ఇంటి అద్దె కట్టడం తప్పు తుంది అని భావించి సీపీఐ ఆధ్వర్యంలో పేదల కోసం చేసిన భూ పోరాటంలో ఒక్కొక్కరికి సెంటున్నర ప్రకారం దాదాపుగా 800 మందికి స్థలాలు ఇచ్చిన సందర్భంగా పేదలందరూ కూడా కొట్టాలు వేసుకొని జీవనం చేస్తున్నారన్నారు. పెద్దమనిషితో పేద లందరికీ పట్టాలు ఇవ్వాలని సీపీఐ గా విజ్ఞప్తి చేస్తున్నామని వారు తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లా రు పై అధికారులతో మాట్లాడి మీ సమస్యను పరిష్కారం చేస్తానని ఆయన హామీ ఇచ్చారనితెలిపారు.

చివరి ఆయకట్టు దాకా సాగునీరు అందించాలి : బి.గిడ్డయ్య

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : హంద్రీ నీవా స్థిరీకరణ పనులు పూర్తి చేసి మండలంలోని 45 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించాలని సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గిడ్డయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం సీపీఐ దేవనకొండ మండల సమితి సమావేశము మండల సహాయ కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గిడ్డయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.మద్దిలేటి శెట్టిలు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు కార్యకర్తలు ఉద్యమాలకు సంసిద్ధులై ఉండాలన్నారు. గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్య వైఖరి వలన పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలపై ఆర్థిక పెనుభారం పడిందన్నారు. రీ సర్వే ద్వారా రైతులకు ఏమాత్రం ఉపయోగ పడలేదన్నారు. రీ సర్వేలో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. రీ సర్వే ద్వారా భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న పంట నష్టపరిహారం నిధులను తక్షణమే రైతుల ఖాతాలకు జమ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో ప్రకటించిన హామీ మేరకు రైతుబంధు పథకం కింద పంట పెట్టుబడి సాయం ఇవ్వాలన్నారు. మండలంలో విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలపై దృష్టి సారించి పాలకులు మండల సమగ్ర అభివృద్ధి పట్ల ప్రణాళికలురూపొందించాలన్నారు. మండలంలో ప్రవహిస్తున్న హంద్రీ-నీవా ప్రధాన కాలువ ద్వారా నేటి వరకు సాగునీరు అందని మిగులు గ్రామాలకు సాగునీరు అందించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. హంద్రీ-నీవా ప్రధాన కాలువకు గుండ్లకుండ దగ్గర చేసి స్లూయిజ్ ఏర్పాటు చేసి గుండ్లకొండ, గుడిమిరల బంటుపల్లి, చెల్లెలచెలిమల, పి.కోటకొండ మీదుగా మాచాపురం చెరువుకు హంద్రి నీవా నీరు అందేలా

చర్యలు చేపట్టాలన్నారు. మండలంలో ప్రజా సమస్యల పరిష్కారం పట్ల నిరంతర పోరాటాలకు భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి నరసింహులు, దేవనకొండ పట్టణ సహాయ కార్యదర్శి వి.రాజశేఖర్, నల్లచెలిమల శాఖ కార్యదర్శి బజారి,, గుడిమిరాళ్ల శాఖ కార్యదర్శి తుకారం, కోటకొండ శాఖ కార్యదర్శి హరిచంద్ర, పాలకుర్తి శాఖ కార్యదర్శి అశ్వద్ధామ, కరివేముల శాఖ కార్యదర్శి బాలాజీ, ఏపీ రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు కండప్ప, ఆటో వర్కర్స్ యూనియన్ కార్యదర్శి బడా సాహెబ్, హమాలీ వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకులు దస్తగిరి, టైలర్ యూని యన్ నాయకులు భాష, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శరత్ కుమార్, ఏఐవైఎఫ్ మండలం కార్యదర్శి రామాంజి, ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు మధు, భాస్కర్, సిపిఐ మండల నాయకులు అబ్బాస్, సుల్తాన్, శ్రీనివాసులు, పెద్ద రంగన్న, లక్ష్మన్న, ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు ఉమేష్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

విద్య పరిరక్షణకై ఉద్యమాలు చేపట్టాలి

విశాలాంధ్ర-పత్తికొండ: ప్రభుత్వ విద్య పరిరక్షణకై ఉద్యమాలు చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా సహాయ కార్యదర్శి ఎం. నాగరాజు పిలుపు నిచ్చారు. సోమవారం ఏఐఎస్ఎఫ్ 89 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పత్తికొండలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఎదురుగా ఏఐఎస్ఎఫ్ పతాకాన్ని జిల్లా మాజీ సహాయ కార్యదర్శి ఎం.నాగరాజు ఆవిష్కరించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అల్తాఫ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నజీర్, మండల కార్యదర్శి శివ, సహాయ కార్యదర్శి మా భాష, అరుణ్‌లు పాల్గొన్నారు.

కోడుమూరు..

రవీంద్ర, జి.పులయ్య ఇంజనీరింగ్ కళాశాలలో

ఓరియంటేషన్ డే వేడుకలు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : స్థానిక వెంకాయ పల్లి రవీంద్ర ఇంజనీరింగ్ మహిళా కళాశాల, జి.పులయ్య ఇంజనీరింగ్ కళాశాలల మొదటి సంవత్సర విద్యా

ర్థులు ఓరియంటేషన్ డే వేడుకలను నిర్వహించారు. కళాశాల చైర్మన్ జీవీఎం మోహన్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రవీంద్ర విద్యాసంస్థల గౌరవ సలహాదారు డా.ఈఎస్ చక్రవర్తి, ముఖ్య అతిథిగా రవీంద్ర విద్యా సంస్థల అధినేత జి.పుల్లయ్య లు పాల్గొన్నారు. కొత్తగా బిటెక్ మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులను డా.ఇ.ఎస్.చక్రవర్తి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రోగ్రామింగ్ స్కిల్స్ పెంపొందించుకోగలిగితే ఉద్యోగాలు వాటంతట అవే మన వద్దకు చేరుతాయని పేర్కొన్నారు. ఏ బ్రాంచి చదువుతున్నమన్నది ముఖ్యం కాదని, ఏ బ్రాంచ్ వారైనా ప్రోగ్రామ్స్‌ల్లో నైపుణ్యం సాధించగలిగితే వారికి కోకొల్లలుగా ఉద్యోగ అవకాశాలు వస్తాయని చెప్పారు. ఏఐ,ఎంఎల్, డేటా సైన్స్, డ్రోన్ వంటి ఆధునిక టెక్నాలజీపై పట్టు సాధించాలని,భావవ్యక్తీకరణ నైపుణ్యాలు పెంచుకోవాలని అప్పుడే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని చెప్పారు. జి.పులయ్య మాట్లాడుతూ ప్రపంచంలో అవకాశాలకు కొదువలేదని, రాబోయే 30 ఏళ్ల ప్రణాళికను విద్యా ర్థులు మొదటి సంవత్సరంలోనే వేసుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సి పాల్స్ డా.కేఈ శ్రీనివాస మూర్తి, డా.సి.శ్రీనివాస రావులు మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు కళాశాలల నియామవళిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాలల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థి ఉద్యమపోరు కెరటం ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు చేసి 88 సం పూర్తి చేసుకొని 89వ సం లోకి అడుగుపెట్టిన ఘన చరిత్ర కలిగిన ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకున్నారు.

ఆలూరు..

నందవరం..

ఎమ్మిగనూరు..

జిల్లాలోని వివిధ కళాశాలలు, వసతి గృహాల్లో నాయకులు, మాజీ నాయకులచే ఆవిష్కరణ అనంతరం జిల్లా కేంద్రంలో సిఆర్ భవన్ నందు ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా అధ్యక్షులు సోమన్న అధ్యక్షత వహించారు. ఏఐఎస్ఎఫ్ పతకాన్ని మాజీ జాతీయ కార్యదర్శి కె.రామాంజనేయులు ఆవిష్కరించారు. అనంతరం మాజీ జిల్లా కార్యదర్శులు మునెప్ప, జగన్నాథం కేకును కట్ చేసి విద్యార్థులకు 89వ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్‌కు భారతదేశంలో ఘనమైన పోరాట చరిత్ర ఉందన్నారు. స్వాతంత్ర్యం రాక పూర్వమే ఉత్తర ప్రదేశ్ లోని లక్నో మహా నగరంలో బెనారస్ విశ్వావిద్యాలయంలో 1936 ఆగస్టు 12న ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించింది. తొలిరోజుల్లో బ్రిటిష్ సామ్రాజ్య వాదులను ఈ దేశం నుంచి తరిమికొట్టే ఉద్దేశంతో, యువతీ, యువకుల్లో దేశభక్తి మెండుగా నింపింది. ఆనాటి ఉద్యమాలలో సంఘానికి సంబంధించిన ఎంతో మంది యువకులు దేశం కోసం బలిదానం చేశారన్నారు. పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన ఈ విద్యార్థి సంఘం స్వాతంత్ర్యనంతరం శాస్త్రీయ విద్యావిధానం అమలుపై నిరంతరం పోరాటాలు సాగిస్తుంది.

చదువుతూ పోరాడు.. పోరాడి సాధించు.. నినాదాలతో విద్యార్థులకు మరింత చేరువ అవుతుంది. ఏఐఎస్ఎఫ్ మాజీ కార్యదర్శులు జిల్లా జి.చంద్రశేఖర్, ఈ శ్రీరాములు గౌడ్, ప్రస్తుత ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యస్. షాబీర్ భాష, సీపీఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి, శ్రావణి, నగర సహకార దర్శి మహేష్, శ్రీనివాసరావు, ఆటో వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి, కృష్ణారెడ్డి విశాలాంధ్ర బీఎంకె నాగరాజు, నగర అధ్యక్షులు మధు, నాయకులు, షబ్బీర్, సూరి, దుగన్న, షఫీ, శ్రీను, అఖిల్, అఖి, సురేంద్ర, మహేష్, భాజా తదితరులు పాల్గొన్నారు.

ఆదోని..

ఆస్పరి..

దేవనకొండ..

మద్దికెర..

హొళగుంద..

గోనెగండ్ల..

వెల్దుర్తి..

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్

కర్నూలు

డిస్ప్యూట్ నెంబరు: 38/2024

మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆదోని బ్రాంచి. డిస్ప్యూటెంట్

వర్సెస్

జి.నరేష్ కుమార్ యాదవ్ మరియు 2 ఇతరులు

అపోనెంట్స్

అపోనెంట్స్ 1 నుండి ముగ్గురికి నోటీసులు

1). జి. నరేష్‌కుమార్ యాదవ్, తండ్రి పేరు: జి. హరిదాస్‌యాదవ్, ఇంటి. నెం.15/177/ఏ, విక్టోరియా పేట, ఆదోని
2). వై.శాంతి, భర్త పేరు: జి.హరిదాస్‌యాదవ్, ఇంటి నెం.15/177/ఏ, విక్టోరియాపేట, ఆదోని
3). జి.రవితేజ, తండ్రి పేరు: జి.రంగన్న, ఇంటి నెం.15/418/25, మహావీర్‌కాలనీ, ఆదోని.

..........అపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ.1,15,200/- రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1నుండి 3వ అపోనెంట్స్ అయిన మీరు 22-08-2024వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీపరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా. 22/08/2024 బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటీ రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్

కర్నూలు

డిస్ప్యూట్ నెంబరు: 37/2024

మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆదోని బ్రాంచి. డిస్ప్యూటెంట్

వర్సెస్

జి.మల్లికార్జున మరియు 3 ఇతరులు

అపోనెంట్స్

అపోనెంట్స్ 1 నుండి నలుగురికి నోటీసులు

1). జి. మల్లికార్జున, తండ్రి పేరు: జి.సుబ్బరాయుడు, ఇంటి నెం.4/18, మస్జీద్ స్ట్రీట్, పత్తికొండ
2). జి.సుబ్బయ్య, తండ్రి పేరు: జి.సుబ్బరాయుడు, ఇంటి నెం.15/85/10/4 టీచర్స్ కాలనీ, పత్తికొండ
3). ఎం.విజయలక్ష్మీ, భర్త పేరు: రామ్మోహన్, ఇంటి నెం. 17/179/5/8, యశోద గార్డెన్, పత్తికొండ

..........అపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ.81,734/- రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1నుండి 3వ అపోనెంట్స్ అయిన మీరు 22-08-2024వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీపరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా. 22/08/2024 బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటీ రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్

కర్నూలు

డిస్ప్యూట్ నెంబరు: 35/2024

మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆదోని బ్రాంచి. డిస్ప్యూటెంట్

వర్సెస్

జి.నవీన్‌కుమార్ యాదవ్ మరియు 2 ఇతరులు

అపోనెంట్స్

అపోనెంట్స్ 1 నుండి ముగ్గురికి నోటీసులు

1). జి. నవీన్‌కుమార్‌యాదవ్, తండ్రి పేరు: జి.హరిదాస్ యాదవ్, ఇంటి నెం.15/177/ఏ, విక్టోరియా పేట, ఆదోని
2). జి.హుచ్చీరప్ప, తండ్రి పేరు: జి.లక్ష్మన్న, ఇంటి నెం.15/177/ఏ, విక్టోరియా పేట, ఆదోని
3). జి.హరిదాస్, తండ్రి పేరు: జి.లక్ష్మన్న, ఇంటి నెం.15/177/ఏ, విక్టోరియా పేట, ఆదోని

..........అపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ.3,63,400/- రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1నుండి 3వ అపోనెంట్స్ అయిన మీరు 22-08-2024వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీపరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా. 22/08/2024 బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటీ రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్

కర్నూలు

డిస్ప్యూట్ నెంబరు: 36/2024

మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆదోని బ్రాంచి. డిస్ప్యూటెంట్

వర్సెస్

ఎస్. దేవరాజు మరియు 3 ఇతరులు

అపోనెంట్స్

అపోనెంట్స్ 1 నుండి నలుగురికి నోటీసులు

1). ఎస్. దేవరాజు, తండ్రి పేరు: ఎస్. ఎలిషా, ఇంటి నెం.45/185/56డి, నరసింహారెడ్డినగర్, కర్నూలు
2). ఏ.దేవసహాయం, తండ్రి పేరు: ఏ.దేవదానం, సీనియర్ అసిస్టెంట్, సర్కిల్ ఆఫీస్, ఏపీఎస్‌పీడీసీఎల్‌టి, కర్నూలు
3). బి.సుందరం, తండ్రి పేరు: బి.ఎర్రన్న, ఇంటి నెం. 45/185/560, నరసింహారెడ్డినగర్, కర్నూలు
4). పి.రమేష్, తండ్రి పేరు: పి.చిన్నబుడ్డన్న, ఇంటి నెం.45/185/560, నరసింహారెడ్డినగర్, కర్నూలు

..........అపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ.3,33,450/- రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1నుండి 4వ అపోనెంట్స్ అయిన మీరు 22-08-2024వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీపరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా. 22/08/2024 బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటీ రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్

కర్నూలు

డిస్ప్యూట్ నెంబరు: 33/2024

మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆదోని బ్రాంచి. డిస్ప్యూటెంట్

వర్సెస్

కె.పద్మ మరియు 3 ఇతరులు

అపోనెంట్స్

అపోనెంట్స్ 1 నుండి నలుగురికి నోటీసులు

1). కె.పద్మ, భర్త పేరు: సి.రాము, జూనియర్ అసిస్టెంట్, మున్సిపల్ ఆఫీస్ ఆదోని మున్సిపాలిటీ, ఆదోని
2.). ఐ.సీ.రాజు, తండ్రి పేరు: ఐ.సీ. నారాయణ, జూనియర్ అసిస్టెంట్, మున్సిపల్ కార్యాలయం, ఎమ్మిగనూరు
3). జి.శాంతకుమారి, తండ్రి పేరు: జి.రాముడు, జూనియర్ అసిస్టెంట్, ఆదోని మున్సిపాలిటీ, ఆదోని
4). కె.రాఘవేంద్ర, తండ్రి పేరు: కె.రామన్న, హెల్త్ అసిస్టెంట్ ఆదోని మున్సిపాలిటీ ఆదోని

..........అపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ.7,08,431/- రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1నుండి 4వ అపోనెంట్స్ అయిన మీరు 22-08-2024వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీపరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా. 22/08/2024 బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటీ రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్

కర్నూలు

డిస్ప్యూట్ నెంబరు: 39/2024

మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆదోని బ్రాంచి. డిస్ప్యూటెంట్

వర్సెస్

జి.నరేష్ కుమార్ యాదవ్ మరియు 2 ఇతరులు

అపోనెంట్స్

అపోనెంట్స్ 1 నుండి ముగ్గురికి నోటీసులు

1). జి. నరేష్‌కుమార్ యాదవ్, తండ్రి పేరు: జి. హరిదాస్‌యాదవ్, ఇంటి. నెం.15/177/ఏ, విక్టోరియా పేట, ఆదోని
2). ఏ. రామకృష్ణ, తండ్రి పేరు: ఏ.హనుమంతప్ప, ఇంటి నెం.4/22ఏ, బసాపురం గ్రామం, ఆదోని
3). వై.శాంతి, భర్త పేరు: హరిదాస్ యాదవ్, ఇంటి నెం.15/177/ఏ, విక్టోరియా పేట, ఆదోని

..........అపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ.4,03,400/- రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1నుండి 3వ అపోనెంట్స్ అయిన మీరు 22-08-2024వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీపరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా. 22/08/2024 బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటీ రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు.

స్కీమ్ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

విశాలాంధ్ర - వెల్దుర్తి: రాష్ట్ర వ్యాప్త స్కీవమ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షురాలు జె.లలిత డిమాండ్ చేశారు. సోమవారం ఏఐటీయూసీ అనుసంధానమైన అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండలంలో తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించాలని నిర్ణయంలో భాగంగా వెల్దుర్తి తహసీల్దార్ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షురాలు జె.లలిత ఆధ్వర్యంలో తహసీల్దార్ చంద్రశేఖర్ వర్మకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 48 ఏళ్ల నుండి గ్రామాల పట్టణాల పేద బడుగు బలహీన వర్గాల తల్లులకు పిల్లలకు సేవల ఉద్దేశాలు నెరవేర్చే దిశలో అతి తక్కువ గౌరవ వేతనాలతో పని చేస్తున్నప్పటికి ప్రభుత్వం తమ శ్రమని గుర్తించడం లేదు తగిన వేతనం ఇవ్వడం లేదన్నారు. 42 రోజుల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఒప్పుకున్న హామీలు వేతనాల పెంపు ఇతర సమస్యలను హామీలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. కనీసం వేతనం రూ.26 వేలు ఇవ్వాలి, మినీ సెంటర్ మెయిన్ సెంటర్‌గా చెయ్యాలని కోరారు. రేషన్ షాప్‌లో ప్రాబ్లంస్ అన్ని పరిష్కరించి సకాలంలో సెంటర్లో సరుకులు చేర వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు బి.మాధవ స్వామి, ఈదమ్మ, వరలక్ష్మి, రేణుక, సాలమ్మ, గంగాభవాని, వెంకట లచ్చుమ్మ, మహేశ్వరి, మహాదేవమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఆస్పరి..

కర్నూలు

మంచి నీటి సౌకర్యం కల్పించాలి : సీపీఐ

విశాలాంధ్ర - కర్నూలు : నగరంలోని 20 వార్డులోని మారుతి మెగా సిటీ వెనుక భాగంలో ఉన్న బీఆర్ అంబేద్కర్ నగర్ ప్రజలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని 2012 సంవత్సరం నుండి కాపురం ఉంటున్నప్పటికి ఆ కాలనీ ప్రజ లకు ఇంటికి పన్ను, మంచినీటి సౌకర్యం,

ఏ అభివృద్ధికి నోచుకోకపోవడం దుర్మార్గ మన్నారు. మున్సిపల్ కమిషనర్ తక్షణమే స్పందించి అక్కడ నివాసం ఉంటున్న వారి ఇండ్ల దగ్గరకు మున్సిపల్ అధికారులు వెళ్లి విచారణ చేయించి ఇంటి పన్నులు, కరెంటు మీటర్లు రోడ్లు సౌకర్యం కల్పించాలన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలోని స్పందన కార్యక్రమం నందు మున్సిపల్ కమిషనర్ అయిన రామలింగేశ్వర రావుని కలిసి వినతి పత్రం అందచేశారు. కమీషనర్‌ని కలిసిన వారిలో సీపీఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి, నగర సహాయ కార్యదర్శులు డి.శ్రీనివాస రావు, సీ మహేష్ బిఆర్.అంబేద్కర్ కాలనీ శాఖ కార్యదర్శి సత్యం తదితరులు ఉన్నారు.

పాఠశాలకు మైక్ సెట్ విరాళం

విశాలాంధ్ర - ఆదోని రూరల్: పట్టణంలోని అర్థగిరి బసవన్న గౌడ్ పురపాలక ప్రాథమిక పాఠశాలకు వేదవ్యాసాచార్ నాగరాజు రూ.10 వేల విలువ చేసే వైర్లెస్ మైక్ సెట్‌ను సోమవారం బహుమతిగా ఇచ్చారు. గత మూడేళ్లుగా విద్యార్థులకు ప్లేట్స్, నోటు పుస్తకాలు, విద్యాసామాగ్రిని ఉచితంగా ఇచ్చే వారని హెచ్ఎం మల్లి కార్జున గుర్తు చేశారు. దాత వేదవ్యాసచార్ నాగరాజును పాఠశాల ఉపాధ్యా యులు పద్మావతమ్మ, వీరచంద్ర యాదవ్, గీత, ప్రమీలమ్మ, శ్రీనివాసులు, పిఆర్సి బీచుపల్లి శాలువ కత్తి పూలమాలతో ఘనంగా సన్మానం చేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 12, ఆగష్టు 2024

రాఘవేంద్ర కాలనీ సమస్యలను పరిష్కరించండి : సీపీఐ

విశాలాంధ్ర – ఎమ్మిగనూరు: ఎమ్మిగనూరు పట్టణం నందు 32వ వార్డులో సంజీవ్ నగర్ సమీపంలో ఉన్న రాఘవేంద్ర కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే పరిష్కరించి, ఆ కాలనీ ప్రజలను ఆదుకోవాలని సీపీఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న, పట్టణ సహాయ కార్యదర్శి సమీవుల్లా తెలిపారు. అనంతరం సోమవారం ఉదయం ఆ కాలనీలో సీపీఐ శాఖ సమావేశం సమావేశాన్ని నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి సిపిఐ శాఖ కార్యదర్శి ఈరమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి జి రంగన్న మాట్లాడుతూ ఈ కాలనీ ఏర్పడి 30 ఏళ్ల కావస్తున్న ఇప్పటి వరకు కనీసం తాగడానికి మంచినీటి పైపు లైన్, సీసీ రోడ్లు, డ్రైనేజీలు వంటి సౌకర్యాలు లేక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. మున్సిపల్ అధికారులు స్పందించి నీటి టాంకర్లను తిప్పడం జరుగుతుందని, ఆ టాంకర్ల నీరు తాగి కాలనీ ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని కాలనీవాసులు తెలపడం జరిగిందని వారు తెలిపారు. ఈ ప్రాంతంలో డ్రైనేజీలు,లేక మురుగునీరు ఇంటి ముందే ఉండడంవల్ల దోమలు విపరీతమై డెంగ్యూ,కలరా లాంటి వ్యాధులకు గురవుతున్నారని, ఈ ప్రాంత ప్రజలు మున్సిపల్‌కి పన్నులు కడుతున్నప్పటికీ మున్సిపల్ అధికారులు కనీస సౌకర్యాలను కల్పించడంలో వైఫల్యం చెందుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఎమ్మెల్యే ఈ కాలనీ ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. కాలనీ మహిళలు, యువకులు పాల్గొన్నారు.

ప్రైవేట్ క్లీనిక్‌లకే పరిమితమైన డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి : ఏఐవైఎఫ్

విశాలాంధ్ర – కర్నూలు : ఎమ్మిగనూర్ ప్రభుత్వ హాస్పటల్ సువరింటెండ్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ విధులకు దుమ్మా కొడుతూ తన సొంత ప్రైవేట్ క్లినిక్‌లకి పరిమితమై ప్రభుత్వ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ అక్తర్ బేగం ప్రసవం కోసం పురిటి నొప్పులతో వెళ్లగా నిర్లక్ష్యంగా వ్యవహరించి శిశువు మృతికి కారణమైన డాక్టర్ కె.మైత్రేయిపై చట్టపరమైన చర్యలు తీసుకోని విధుల నుండి బహిష్కరించాలని ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్‌చేశారు. సోమవారం బాధిత కుటుంబంతో కలిసి ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కర్నూల్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు పి.రాజీవ్‌లు మాట్లాడుతూ ఎమ్మిగనూరు ప్రభుత్వ హాస్పటల్ సువరి ంటెండెంట్ డాక్టర్ కె.మైత్రేయి హాస్పటల్లోనే సిబ్బంది, డాక్టర్లు, సక్రమంగా విధులకు హాజరవుతున్నారా లేదా పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందా లేదా అన్న విషయం పక్కన పెట్టి శ్రీహిత అనే ఒక ప్రైవేట్ క్లినిక్ పెట్టుకొని ప్రభుత్వ హాస్పిటల్ కంటే ఎక్కువ సమయం తన హాస్పిటల్లోనే గడుపుతున్నారన్నారు. ప్రభుత్వ హాస్పిటల్‌కి వచ్చే గర్భిణీ స్త్రీలను శ్రీహిత క్లినిక్ రావాలని చెబుతూ అక్కడే వైద్యం నిర్వహిస్తుందని ఇది ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధమని ఇలాంటి వారిని వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. జూన్ నెల 7న నందవరం మండలం ముగతి గ్రామానికి చెందిన అక్తర్ భేగం ప్రసవం కోసం పురిటి నొప్పులతో వెళ్లగా వారిని బెదిరించి ఇవాళ చెయ్యను అని మూడు రోజులు తర్వాత రండి నేను చెప్పినట్టు వింటేనే ఇక్కడికి రండి బెదిరించి నిర్లక్ష్యం వహించి వారి శిశువు మరణానికి కారణమైందన్నారు. ఈ సంఘటన పైన సమగ్ర విచారణ జరిపించాలని బాధితులతో పాటు ఎమ్మిగనూరులో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించి స్పందనలో కలెక్టర్‌కి వినతి పత్రాలు సమర్పిస్తే డాక్టర్ కె.మైత్రేయి బెదిరింపులకు పాల్పడుతూ డబ్బులు ఆశ చూపిస్తూ బాధితులను భయ భ్రాంతులకు గురి చేస్తుందన్నారు. డాక్టర్ తప్పు చేయనప్పుడు బాధితులకు డబ్బులు ఆశ ఎందుకు చూపిస్తుందని ప్రశ్నించారు. ఇలాంటి డాక్టర్లను సస్పెండ్ చేసి గర్భిణీ స్త్రీలకు రక్షణ కల్పించడంతో పాటు మరొక పసికాందు ప్రాణం బలికాకుండా జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల స్పందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాధితులు అఖ్తర్ బేగం, ఖాదర్ బాష ఆమె భర్త ఖాదర్ బాష వారి కుటుంబ సభ్యులు హెలిమా, అల్లాద్దీన్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు చంటి, నగర నాయకులు శివ శ్రీకాంత్, ప్రభాకర్, ఎమ్మిగనూరు పట్టణ నాయకులు ప్రవీణ్, శేఖర్, జెరూసలేం, మండల నాయకులు లోకేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

వివిధ కేసులలో సీజ్ చేసిన వాహనాలు వేలం

విశాలాంధ్ర – కోడుమూరు : కోడుమూరు సెబ్ కార్యాలయ పరిధిలోని ఆయా గ్రామాల్లో అక్రమ మద్యం,నాటు సారా తరలిస్తూ పట్టుబడిన వివిధ కేసులలో సీజ్ చేసిన మోటర్ బైక్‌లకు వేలంపాట నిర్వహించగా వచ్చిన ఆదాయం రూ.2,16,934లు ప్రభుత్వ ఖజానాకు జమ చేసినట్లు కర్నూలు అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ వినోద్ కుమార్ తెలిపారు. అనంతపురం ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ కమిషనర్, కర్నూలు ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ ఎస్.రవి కుమార్ ఆదేశాల మేరకు కర్నూల్ అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ వినోద్ కుమార్ అద్వరంలో సోమవారం ఉదయం వివిధ కేసులలో సీజ్ చేసిన మొత్తం 5వాహనాలకు ప్రజల సమక్షంలో బహిరంగ వేలం పాట నిర్వహించగా, మొత్తం 4వాహనాలను వేలం పాటలో ఔత్సాహికులు దక్కించుకున్నారు. 4 వాహనాల ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ.1,28,000 కాగా రూ.1,81,300 లకు వేలం వేయగా, వీటి మీద జిఎస్టి రూపంలో రూ.35,634లు వెరసి మొత్తం రూ.2,16,934 ప్రభుత్వ ఖజానాకు జమ చేసినట్లు ఆయన తెలియజేశారు. ఈ వేలం పాటలో కోడుమూరు సెబ్ సీఐ రామాంజనేయులు, ఎస్ఐ అలిబేగ్, సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్‌ని కలిసిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : ఇటీవల ఆళ్లగడ్డ తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన రత్న కుమారిని టిడిపి నాయకులు కలిశారు. కర్నూల్ జిల్లా ఉమ్మడి టిడిపి మాజీ ఉపాధ్యక్షుడు గూడూరు సంజీవ రాయుడు, అహోబిలం టిడిపి నాయకులు ఎస్.ఎల్. రమణ, వీరభద్రుడు తదితరులు తహసీల్దార్ జ్యోతి రత్న కుమారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌తో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విన్నవించారు. పార్టీలకు అతీతంగా సమస్యలను పరిష్కరించాలని కోరారు.

14 టీఎంసీలకు చేరుకున్న నీటిమట్టం



విశాలాంధ్ర – వెలుగోడు : తెలుగు గంగ ప్రాజెక్టులో భాగమైన ఎన్టీఆర్ జలాశయంలో పూర్తిస్థాయి నీటిమట్టం 16.95 టీఎంసీలు కాగా, ప్రస్తుతం రిజర్వాయర్లు 14.4 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు తెలుగగంగ ఏఈ శివ నాయక్ తెలిపారు. బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నుంచి లింక్ ఛానల్ ద్వారా రిజర్వాయర్ లోకి 8500 క్యూసెక్కుల నీరు వస్తుంది. రిజర్వాయర్ నుంచి మద్రాసు కెనాల్ కాల్వకు 5 వేల క్యూసెక్కులు, స్పిల్ వే గేట్ల ద్వారా గాలేరుకు 4 వేల క్యూసెక్కులు, వన్‌ఆర్ తూము ద్వారా 30 క్యూసెక్కులు, వన్ ఎల్ తూము ద్వారా 20 క్యూసెక్కుల నీరు బయటకు సాగునీటి కోసము విడుదల చేస్తున్నారు.

తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పించాలి

విశాలాంధ్ర – ఆదోని రూరల్: మండలంలోని మదిరి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశలో తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కా,, కె.అజయ్ బాబు,సీపీఐ మండల కార్యదర్శి కల్లుబావిరాజు డిమాండ్ చేశారు. సోమవారం మదిరి గ్రామంలో శాఖ కార్యదర్శి సోమన్న అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సుమారు 4వేలు పైచిలుకు జనాభా ఉన్నప్పటికీ కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో పాలకులు అధికారులు విఫలం చెందారనిఆగ్రహ వ్యక్తం చేశారు. పక్కనే ఎల్ఎల్సి కాల్వ ప్రవహిస్తున్న తాగడానికి మంచినీరు అందించడం లేదన్నారు. 20 రోజులైనా తాగడానికి మంచినీళ్లు రాకపోగా, కనీసం ఇతర అవసరాలకు బోర్లు కూడా పనిచేయడం లేదని చెప్పుకొచ్చారు. మహిళలకు మరుగుదొడ్లు లేక ఆరుబయటనే కాల కృత్యాలు తీర్చుకుంటున్నారని మండిపడ్డారు. మురుగు కాలువలు శుభ్రపరచకుండా మురుగునీటితో దర్శనమిస్తూ దోమల విజృంమనతో ప్రజల అనారోగ్యాల పాలవుతున్నారని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు దృష్టిపెట్టే అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.సమావేశంలో ఏపీ రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఎల్లప్ప,శాఖ కార్యదర్శి అస్లాం,మహబూబ్ బాషా,కాసిం తదితరులు ఉన్నారు.

నంద్యాల ప్రజల సమస్యలను పరిష్కరిస్తాం

విశాలాంధ్ర – నంద్యాల : కష్టాల్లో ఉన్నామంటే చాలు, క్షణం ఆలోచించకుండా ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నారు ఆంధ్రప్రదేశ్ న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్. నంద్యాల టీడిపి కార్యాలయం నందు లిమన ఊరు ం మన బాధ్యతలి కు నంద్యాల ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తుల తక్షణ పరిష్కారానికి సిబ్బందికి మంత్రి ఆదేశాలు జారీ చేశారు. దీంతో తమ కష్టాలు విన్నవించుకునేందుకు మన ఊరు- మన బాధ్యతకు వచ్చిన ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజలకు ఏ సమస్య వచ్చినా టిడిపి అండగా ఉంటుందని, అంతే కాకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేరస్తామని మంత్రి తెలియజేశారు. అనంతరం కార్యాలయానికి విచ్చేసిన ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను విని తక్షణమే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

గ్రామ స్వరాజ్యమే సర్పంచుల లక్ష్యం

విశాలాంధ్ర- చిప్పగిరి: గ్రామ స్వరాజ్యవే .లక్ష్యంగా గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉండాలని చిప్పగిరి మండల ప్రత్యేక అధికారి ఉమామహేశ్వర అన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన గ్రామ సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు మూడు రోజులు పాటు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగానే మండల పరిషత్ కార్యాలయము నందు మండల అభివృద్ధి అధికారి కొండయ్య ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మండల ఎంపీపీ జూటూరు హేమలత హాజరయ్యారు. వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నివసించే ప్రజలకు మౌలిక వసతులు కల్పించినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. గ్రామాలలో మంచినీటి సౌకర్యం, వీధిలైట్లు, డ్రైనేజీ వ్యవస్థ తోపాటు ప్రధాన రహదారులపై అవగాహన కలిగి ఉండాలని శిక్షణ తరగతులలో భాగంగా గ్రామ సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు తెలియజేశారు. ఈ మూడు రోజులు జరిగే శిక్షణ కార్యక్రమాలకు ప్రతి ఒక్క గ్రామ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శులు తప్పక హాజరు కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యుఆర్‌డిఓ బాలన్న, మండల పరిధిలోని ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

కనీస వేతనం ఇవ్వాలి

విశాలాంధ్ర-డోన్ : అంగన్వాడి వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు అందించాలని ఏఐటీయూసీ డోన్ నియోజక వర్గ అధ్యక్ష, కార్యదర్శులు పుల్లయ్య, అబ్బాస్, అంగన్వాడి అసోసియేషన్ జిల్లా కార్యదర్శి జూలేఖ, ట్రెజరరీ ఎస్తేరమ్మ, డోన్ తాలూకా కార్యదర్శి స్వర్ణలత అన్నారు. అంగన్వాడీ వర్కర్లకు కనీస వేతనం కల్పించాలని కోరుతూ సోమవారం ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ మహేశ్వర రెడ్డి కి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 42 సంవత్సరాలుగా అంగన్వాడీ వర్కర్లు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విశేషంగా సేవలు అందిస్తున్నరన్నారు. గర్భిణీలకు, బాలింతలకు, కిశోర బాలికలు, చిన్నారులకు పౌష్టికాహారం అందజేస్తూ, విద్య పట్ల అవగాహన కల్పిస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాల నిర్మలకు అంగన్వాడీల పాత్ర కీలకమైనది అన్నారు తీవ్ర ఇబ్బందులకు మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా మార్చాలన్నారు. అంగన్వాడీలపై రాజకీయ వేధింపులు అపాలన్నారు. ప్రతినెల వేతనాలు సక్రమంగా అందజేసి, సంపూర్ణ పోషణ బిల్లును తక్షణమే అమలు చేయాలన్నారు. గ్రాడ్యూటీని వెంటనే అమలు పర్చాలన్నారు. అంగన్వాడీలను ఆదుకోవాలని అన్నారు. ఎప్పటికప్పుడు ఖాళీగా ఉన్న అంగనవాడి టీచర్లు, ఆయన పోస్టులను భర్తీ చేయాలన్నారు విధులు నిర్వహిస్తూ చనిపోయిన వారికి వారి కుటుంబంలో వారికి ఉద్యోగం కల్పిస్తూ రూ.5 లక్షల రూపాయలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ అసోసియేషన్ నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

హంద్రీనీవాకు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర – నందికొట్కూరు: నియోజక వర్గంలోని మల్యాల ఎత్తిపోతల పథకం నుంచి హంద్రీనీవాకు ఎమ్మెల్యే గిత్త జయసూర్య సోమవారం నీటిని విడుదల చేశారు. ఉదయం 10:30 గంటలకు హంద్రీనీవా పంపుహౌజ్‌లోని 7వ మోటార్ పంపుకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరము గంగమ్మకు జల హారతి ఇచ్చారు. 1,7,8,10,11,5 పంపుల ద్వారా 1500 క్యూసెక్కుల నీటిని హంద్రీనీవా ప్రధాన కాలువకు విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ రైతులు ఆనందంగా ఉండాలని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అనుక్షణం పరితపిస్తున్నామన్నారు. టీడీపీ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని, పదేళ్లలో ఎన్నడులేని విధంగా వానలు సమృద్ధిగా కురుస్తున్నాయన్నారు. ప్రతి నీటి బొట్టును రైతులు సద్వినియోగం చేసుకోవాలని, నీటిని సద్వినియోగం చేసుకునేటప్పుడు నీటి వృథాను అరికట్టవచ్చన్నారు జల వనరుల శాఖ ఈఈ సురేష్ రెడ్డి, డిఈ చిన్నయ్య, ఏఈఈ మహీంద్రా రెడ్డి, జలవనుల విద్యుత్ శాఖ డిఈ శాలిని, జేఈలు సరిత, ఉదయశ్రీ, టిడిపి నాయకులు, రైతులు, బాల మద్దయ్య, అంజిబాబు, కృష్ణ, పాల గౌడు, లక్ష్మన్న, శ్రీనివాసులు, కమల్, అక్బర్, శంకర్ గౌడ్, నరసన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యాన్ని అందించండి

విశాలాంధ్ర- అవుకు: ప్రభుత్వ ఆసు పత్రికి వచ్చే రోగు లకు మెరుగైన వైద్యాన్ని అందించాలి అని డిస్టిక్ కో ఆర్డినేటర్ ఫర్ హాస్పిటల్స్ సర్వీసెస్ డాక్టర్ జఫ్రుల్లా అన్నారు. పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ల్యాబ్, ఫార్మసీ, వార్డులను తిరిగి పరిశీలించారు. వైద్య సదుపాయాల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రి రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కలను పెంచడంతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో మందులు ఉన్నాయా ఏఏ రకాల పరీక్షలను జరుపుతున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి రోగులు ఏ సమయంలో వచ్చిన మెరుగైన వైద్యం అందించాలి అని వైద్యులకు సూచించారు. ఆసుపత్రిలో ఏవైనా సమస్యలు ఉంటే ఉన్నతాధికార దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఆసుపత్రిలో పోస్టుమార్టం అసిస్టెంట్ లేరని వైద్యులు ఆయన దృష్టికి తీసుకురావడంతో ఈ విషయాన్ని ఉన్నతాధికార దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ అభినయ్, వైద్యులు డాక్టర్ జయరాం, డాక్టర్ ఇందిరా కళ్యాణి, డాక్టర్ రవికుమార్, స్టాఫ్ నర్స్ లు కళా ప్రపూర్ణమ్మ, అనసూయమ్మ, రత్నమ్మ, పుష్పావతి, అమరావతి, ఫార్మసిస్ట్ రామస్వామి, ల్యాబ్ అసిస్టెంట్ నరేష్ కుమార్, రేడియో గ్రాఫర్ మురళి, జీడిపి మల్లికార్జున, డీఈఓ సుజాత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ విధులు బాధ్యతలపై శిక్షణ

విశాలాంధ్ర- క్రిష్ణగిరి: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీలో జరిగే విధులు బాధ్యతలపై పంచాయతీ సిబ్బందికి మూడు పాటు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఇన్చార్జి ఎంపిడిఓ రామస్వామి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు సర్పంచులకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇనిస్ట్యూట్ రూరల్ డెవలప్మెంట్ పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇన్చార్జి ఎంపీడీవో రామస్వామి మాట్లాడుతూ పంచాయతీలో పారిశుధ్యం, వీధిలైట్లు, పంచాయతీ ఫిర్యాదులు, పంచాయతీ బిల్లులు సంబంధిత వివరాలను గ్రామ పంచాయతీ చట్టం ప్రకారం ఏ విధంగా ఉంటాయనే విషయాలపై ట్రైనింగ్ అయిన రిసోర్స్ పర్సన్స్ సుంకన్న, మస్తాన్ వలి, శ్రీధర్‌మూర్తిల ద్వారా మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ కార్య క్రమానికి సర్పంచ్‌తో పాటు పంచాయతీ అధికారులు హాజరై విధివిధానాలు నేర్చుకోవాలన్నారు. ట్రైనింగ్ అయిన అనంతరం గ్రామ సచివాలయంలో కార్యదర్శులు గ్రామ సభల ద్వారా గ్రామపంచాయతీ విధివిధానాలను తెలియజేయాలన్నారు. ఈ ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనుష, సావిత్రి, హరికృష్ణ సర్పంచులు రవి మోహన్, లక్ష్మీశ్వరయ్య పాల్గొన్నారు.

సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణాలలో తనిఖీలు

విశాలాంధ్ర – కోడుమూరు: పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర సీడ్స్, పెస్టిసైడ్స్, బాబా సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణాలలో మండల వ్యవసాయ అధికారి ఎన్ రవిప్రకాష్ తనిఖీలు నిర్వహించి బిల్లులు, రికార్డులు పరిశీలించారు. సోమవారం ఆయన పట్టణంలోని స్థానిక సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏవో రవిప్రకాష్ మాట్లాడుతూ తనిఖీల్లో భాగంగా ఆయా దుకాణాల్లోని 5రకాల విత్తన నమూనాలను సేకరించి, వాటిని నాణ్యత ప్రమాణాలను పరీక్షించుట కొరకు తిరుపతిలోని రీజనల్ కోడింగ్ సెంటర్ వారికి పంపించడం జరిగిందన్నారు. మండలంలోని రైతులు వారి పంట పొలాల్లో ఏవైనా ఎరువులు, పురుగుమందులు స్ప్రే చేయుటకు రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించి జాగ్రత్తలు, పలు సూచనలు తీసుకోవాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా దుకాణాల యజమానులు, గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించండి

విశాలాంధ్ర – పెద్దకడబూరు : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కొరకు స్థలం కేటాయించాలని సోమవారం కర్నూలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రంజిత్ బాషకు పెద్దకడబూరు మండల పరిధిలోని మేకడోణ గ్రామ అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు సుందర్ రాజు, ప్రసన్న బాబు, బట్టి సత్తెప్ప వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేకడోన గ్రామంలో దాదాపు 2000 కుటుంబాలు అన్ని కులాల వారు జీవిస్తున్నామన్నారు. అందులో 200పైగా దళిత కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. అన్ని కులాల సహకారంతో అందరి ఆమోదంతో అనగారిన వర్గాల ఆశాజ్యోతి దేశంలో విద్య, ఉద్యోగ, రాజకీయ, ఉపాధి రంగాల్లో అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు హక్కులు కల్పించిన మహానుభావున్ని స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మేకడోణ గ్రామంలోని బస్టాండ్ ఆవరణంలోని కుప్పే మాబు ఇంటి ముందు ఉన్న ప్రభుత్వ భూమిలో ప్రతిష్ట చేయాలని తలుచుకున్నట్లు తెలిపారు.

గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలి

విశాలాంధ్ర –కల్లూరు: గ్రామాల అభివృద్ధితోనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని డిపిఓ నాగరాజు నాయుడు అన్నారు. ఈ మేరకు సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు మూడు రోజుల శిక్షణ ,రిఫ్రెష్మెంట్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీపీవో నాగరాజునాయుడు, ఎంపీపీ అధ్యక్షులు బోయ శారద, ఎంపీడీఓ చంద్రశేఖర్ రెడ్డి ఈ ఓ ఆర్ డి రవి కిషోర్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లో అనేక సంపద వస్తుందని వాటితోనే గ్రామాభివృద్ధి చేసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వాటితో పాటు వీధిలైట్లను అవసరమైన మేరకు మాత్రమే వెలిగేలాగా చూసి విద్యుత్తును ఆదా చేయాలన్నారు. గ్రామాలకు నీరు అందించే మోటర్లను అవసరమైన మేరకు వాడుకొని నిత్యం నీరు వృథా కాకుండా చూసుకోవాలని తడి పొడి చెత్తను వేరు చేసి వాటి ద్వారా వచ్చిన ఎరువులను విక్రయించి గ్రామాలకు ఆదాయం సమకూర్చుకోవాలని చూపించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీలు లచప్ప ,నాగేశ్వ రావు , సైలెషనాథ్, పీహెచ్ సి కల్లూరు ఐసిడిఎస్ జామిలాబీ, జేజే ఎం బీమా శంకర్ రెడ్డి, ఎంఈఓ వనజకుమారి, పరిశుభ్రత పారిశుధ్యం, జీపీడీపీ ప్రణాళిక సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర- చిప్పగిరి: మోటార్ సైకిల్‌ను కారు ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్ర గాయాలు పాలైన సంఘటన సోమవారం చిప్పగిరి మండలంలో చోటుచేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండల పరిధిలోని కుందన గుర్తి గ్రామానికి చెందిన కురువ గాది లింగప్ప, ములగిరి పెద్దన్న సొంత గ్రామమైన కుందన గుర్తి నుండి మండల కేంద్రమైన చిప్పగిరికి బ్యాంకు పని నిమిత్తం మోటార్ సైకిల్‌పై వెళ్తున్న సమయంలో ఆలూరు నుండి అతివేగంగా వస్తున్న గుర్తు తెలియని వాహనం కుందనగుర్తి బస్టాండ్ సమీపంలో ఎడమ వైపు వెళుతున్న మోటార్ సైకిల్‌ను వెనుక భాగము నుండి ఢీకొనడంతో కురువ గాదిలింగప్ప ములగిరి పెద్దన్న తీవ్రంగా గాయపట్టడంతో స్థానిక చిప్పగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం అక్కడ నుండి అనంతపురం జిల్లా గుంతకల్ పట్టణంలోనే ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. గాయాలు తీవ్రతరం కావడంతో మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూల్ కు తరలించడం జరిగిందని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. మోటార్ సైకిల్ ను ఢీకొట్టిన కారును పట్టుకొని కఠినంగా శిక్షించి తీవ్రంగా గాయపడిన బాధితులకు న్యాయం చేయాలన్నారు.

రైతులను పరామర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర- కల్లూరు: గడ్డి వాములు కాలి పోయి నష్టపోయిన రైతులను అన్ని విధానాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే గౌరు చరిత్ర రెడ్డి హామీ ఇచ్చారు. ఈ మేరకు సోమవారం మండల పరిధిలోని పెద్దటేకూరు గ్రామాన్ని ఎమ్మెల్యే గౌరు చరిత్ర రెడ్డి సందర్శించి రైతులు సుధాకర్, ఎల్లప్ప, కోటయ్య లకు ఒక్కొక్కరికి పది వేల రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నష్టపోయిన రైతులను ప్రభుత్వం తరఫున అన్ని విధాల ఆదుకుని తమ వంతు సహకారం అందిస్తానని, ప్రభుత్వం నుండి నష్టపరిహారం సకాలంలో రైతుల అందేల చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉలిందకొండ ఎస్సై నరేష్, పెద్దటేకూరు టిడిపి పార్టీ నాయకులు తరుణ్, రెడ్డి, సురేష్, మండల కన్వీనర్ రామాంజనేయులు, టిడిపి పార్టీ నాయకులు మాదేష్, ఇద్దం రమణ, మహబూబ్ బాష, మాబాష, అన్వర్, పంచాయతీ సెక్రెటరీ మాధవి,వీఆర్వో పాల్గొన్నారు.

ఏపీఎస్ ఆర్టీసీ సిబ్బందికి మధ్యాహ్న భోజనం

విశాలాంధ్ర – ఎమ్మిగనూరు: స్థానిక ఏపీఎస ఆర్టీసీ ఎమ్మిగనూరు డిపోలో శ్రావణమాసాన్ని పురస్కరించుకుని రెండవ సోమవారం నాడు డిపో మేనేజర్ బి.అమర్నాథ్ ఉరుకుంద సర్వీసు చేస్తున్నటువంటి డ్రైవర్ కండక్టర్లకు మధ్యాహ్న భోజనాన్ని ఎంప్లాయిస్ యూనియన్ డిపో అధ్యక్ష, కార్యదర్శులు ఎండి గౌస్, ఎమ్మెస్ వాసులు, కోశాధికారి బసవరాజు, సహాయ కార్యదర్శి శ్రీరాములు ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా డిపోమేనేజర్ మాట్లాడుతూ సర్వీస్ చేస్తూ ఉరుకుంద వెళ్లేటప్పుడు మధ్యలో ఎక్కడైనా ట్రాఫిక్ జామ్ అయి నిలబడిపోయి భోజనాలు లేకుండా డ్రైవర్ కండక్టర్లు ఇబ్బంది పడకుండా శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని డ్రైవర్ కండక్టర్లకు మధ్యాహ్న భోజన ప్యాకెట్లను అందజేస్తున్నామన్నారు. నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్, కార్యదర్శులు ముస్తాక్ అహ్మద్‌లు పాల్గొ న్నారు. ఈ కార్యక్రమాన్ని డిపో మేనేజర్ అమర్నాథ్‌తో పాటు బస్టాండ్ మేనేజర్ ఎల్లప్ప, కంట్రోలర్ ఎండి గౌస్, ఎమ్మార్ నాత్, బీసీ శేఖర్, శ్రీదేవి, శ్యామల కేఎన్ లింగయ్య తదితరులు పాల్గొన్నారు. శ్రావణ మాసంలో సోమవారం, గురువారాల్లో ప్రత్యేక బస్సులు నడపబడునని తెలిపారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన విద్యా కమిటీ చైర్మన్

విశాలాంధ్ర –గోనెగండ్ల: మండల పరిధిలోని గాజుల దిన్నె ప్రాజెక్టు సమీపం దగ్గర ఉన్న ఏపీ మోడల్ స్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని ఏపీ మోడల్ స్కూల్ విద్యకమిటీ చైర్మన్ షేక్ గౌస్ పరిశీలించారు. విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న సమయంలో స్వయంగా మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. ఈ సందర్భంగా విద్యా కమిటీ చైర్మన్ షేక్ గౌస్ మాట్లాడుతూ భోజనం చాలా బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యకమిటి సభ్యులు గానిగ బాష, మాలిక్ బాష సుభాన్, గాజుల దిన్నె చంద్ర, బడేసా, అక్బర్, జయన్న పాల్గొన్నారు.

విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం : జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర –కర్నూలు క్రైం : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన విచారించి, పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ తెలిపారు. స్థానిక కొత్తపేటలోని రెండో పట్టణ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 115 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, సిఐలు శివశంకర్, హాజీవలి పాల్గొన్నారు.